క్లుప్తంగా

ఇన్‌చార్జ్ ఎంపీఓగా శ్రీధర్



సంగెం : ఇన్‌చార్జ్ మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ)గా దుగ్గొండి ఎంపీఓ శ్రీధర్ శుక్రవారం అదనపు బాధ్యతలు చేపట్టారు. ఆయన ఎంపీడీఓ కాసర్ల రవీందర్‌ను కలిసి విధుల్లో చేరారు. ఈ సందర్భంగా శ్రీధర్‌కు పంచాయతీ కార్యదర్శులు యాదగిరి, రాజ్‌కుమార్, ఖలీల్, శరత్, రవీందర్ శుభాకాంక్షలు తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ



నర్సంపేట : చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన చీరబోయిన గణేశ్‌కు మంజూరైన రూ.14 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొరె కుమారస్వామి శుక్రవారం పంపిణీ చేశారు. అనంతరం కుమారస్వామి మాట్లాడారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో గణేశ్‌కు చెక్కు మంజూరైందని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఈర్యానాయక్, మాజీ సర్పంచ్ మేకల నర్సయ్య, నాయకులు బొంత శ్రీను, కుండె కుమారస్వామి, మెంతుల రమేశ్, ఎల్లాగౌడ్, బాబు, తోట రాము, చెవ్వ బక్కన్న, చంద్రమౌళి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్‌కుమార్, కొమురయ్య, జైపాల్‌రెడ్డి, గుంజ రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారం కీలకం



ఖానాపురం : ఆరోగ్య పరిరక్షణలో పోషకాహారం కీలకమని మాజీ ఎంపీటీసీ విజాకర్ రావు తెలిపారు. మండలంలోని ధర్మారావుపేటలో శుక్రవారం నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. పోషక ఆహారంపై అవగాహన కల్పించారు. మహిళలు ఆహారంలో ఉడికించిన కోడిగుడ్లు, ఆకుకూరలు ఉండేలా చూసుకోవాలని సూచించారు. పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లల్లో ఎదుగుదల ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం మహిళలతో అంగన్‌వాడీ టీచర్లు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రాణి, ఐలమ్మ, శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

సంగెం : మండలంలోని చింతలపల్లి శివారు వాలునాయక్ తండాకు చెందిన కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీల నాయకులు బీజేపీలో గురువారం రాత్రి చేరగా వారికి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పగడాల కాళీప్రసాద్‌రావు కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం కాళీప్రసాద్‌రావు మాట్లాడారు. పార్టీలో చేరిన బాదావత్ రాజేశ్, బోడ వసంత్ కుమార్, బానోత్ అనిల్‌కుమార్, సుబ్బులు, బోడ బాలు, బానోత్ భాస్కర్, అజ్మీరా రాజన్న, తదితరులను అభినందించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దామెరుప్పల చంద్రమౌళి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు బుట్టి కుమారస్వామి, నాయకులు వాసం సురేశ్, బెజ్జంకి శేశాద్రి, పైండ్ల శ్యామ్, గుండేటి పవన్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

యువతిని గర్భవతిని చేసిన ఆటోడ్రైవర్

నర్సంపేట రూరల్ : డిగ్రీ చదువుతున్న యువతిని గర్భవతిని చేసిన ఆటోడ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు నర్సంపేట టౌన్ సీఐ రఘుపతిరెడ్డి తెలిపారు. వివరాలిలా.. నర్సంపేటకు చెందిన ఓ యువతి స్థానిక డిగ్రీ కళాశాలలో చదువుతోంది. ఆమె ప్రతిరోజూ ఆటోడ్రైవర్ లక్ష్మణ్‌కు చెందిన ఆటోలో కళాశాలకు వెళ్లేది. ఈ క్రమంలో ఆమెను ఆటోడ్రైవర్ లోబర్చుకుని గర్భవతిని చేశాడు. యువతి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

విద్యార్థులకు సేవలు అందిస్తాం



పర్వతగిరి : ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు సేవలు అందిస్తామని రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ అధ్యక్షుడు శివప్రసాద్, కార్యదర్శి ఎల్ల రాజు తెలిపారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కాలేజీ విద్యార్థులకు క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం సౌండ్‌బాక్స్ అందజేశారు. అలాగే బాలికల హాస్టల్‌కు 30 ట్యూబ్‌లైట్లు, 40 కిటికీలకు మెష్‌నెట్ అందించారు. ఈ సందర్భంగా శివప్రసాద్, ఎల్ల రాజు మాట్లాడారు. విద్యార్థుల అవసరాలు తీర్చేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు నాగమణి, కల్పన, హాస్టల్ వార్డెన్ గౌతమి, ఎమ్మార్సీ జయరాజ్, క్లబ్ సభ్యులు నర్సింహరావు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ప్రయాణికులకు తిప్పలు

● బస్ షెల్టర్ లేక ఇబ్బందులు



బురదమయంగా మారిన బస్టాండ్ ఆవరణ

నెక్కొండ : ఆర్టీసీ ప్రయాణికులకు తిప్పలు తప్పడం లేదు. బస్సుల కోసం రోడ్లపైనే నిరీక్షించాల్సిన దుస్థితి నెలకొంది. వర్షం కురిస్తే తల దాచుకునేలా బస్ షెల్టర్లు లేకపోవడంతో ఇబ్బంది నెలకొంది. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు బస్టాండ్ బురదమయం కావడంతో అందులోకి ప్రయాణికులు వెళ్లే పరిస్థితి లేదు. స్థానిక హైస్కూల్, తెలంగాణ సెంటర్లకు వరంగల్, మహబూబాబాద్ వైపు నుంచి రాకపోకలు సాగించే బస్సులు రోడ్డుపైనే తిప్పుతుండడంతో ప్రమాదం పొంచి ఉంది.

ఆదాయం ఉన్నా.. అభివృద్ధి సున్నా

బస్టాండ్ పరిధిలో 25 గుమ్టీలు (డబ్బా దుకాణాలు) ఉండగా ఆర్టీసీకి అడ్వాన్స్ రూపంలో రూ.5 లక్షలు సమకూరాయి. ప్రతినెలా రూ.లక్షకు పైగా అద్దె వస్తోంది. అయినా ఆర్టీసీ అధికారులు బస్టాండ్ అభివృద్ధిపై శ్రద్ధ చూపడం లేదు. నెల రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో బస్టాండ్ బురదమయంగా మారింది. దీంతో బస్సులు బస్టాండ్‌లోకి వచ్చి బురదలో చిక్కిన ఘటనలూ ఉన్నాయి. బస్సుల పరిస్థితే అలా ఉంటే ఇక ప్రయాణికుల సంగతి చెప్పనలవి కాదు. అధికారుల నిర్లక్ష్యంతో ప్రయాణికులకు తిప్పలు తప్పడం లేదు.

వసతులు కరువు

నిత్యం వేలాది మంది ప్రయాణికులు నెక్కొండ మీదుగా ఇతర ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారు. జిల్లాలో ఏకైక రైల్వేస్టేషన్ మండల కేంద్రంలో ఉండడంతో సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల ద్వారా మండల కేంద్రానికి చేరుకుని హైదరాబాద్, విజయవాడ, తదితర ప్రాంతాలకు రైళ్లలో వెళ్తారు. ఈ క్రమంలోనే ఆర్టీసీ సంస్థకు ఆదాయం మెండుగా వస్తోందన్నది వాస్తవం. ఇదిలా ఉండగా వరంగల్, మహబూబాబాద్ డిపోల బస్సులు స్థానిక బస్టాండ్‌కు రాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వృద్ధులు, మహిళలు, చిన్నారులు బస్సు దిగి రైల్వే అండర్ బ్రిడ్జిలో నిలిచిన మురుగు నీటిలో నుంచి నడవక తప్పని పరిస్థితి నెలకొంది.

బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలి



స్థానిక ప్రభుత్వ హైస్కూల్, తెలంగాణ సెంటర్లలో ఆర్టీసీ బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలి. ప్రయాణికులు నిల్చోవడానికి కూడా స్థలం లేదు. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ బస్సుల కోసం వేచి ఉండాల్సి వస్తోంది. బస్సులు తప్పనిసరిగా బస్టాండ్ వెళ్లేలా అధికారులు చర్యలు చేపట్టాలి.

– రజియా, ప్రయాణికురాలు

క్రీడలతో విద్యార్థుల్లో పోటీతత్వం



క్రీడాకారులతో ఎంఈఓ శ్రీధర్, అధ్యాపకులు

● మండల విద్యాధికారి శ్రీధర్

వర్ధన్నపేట : క్రీడలతో విద్యార్థుల్లో పోటీతత్వం పెంపొందుతుందని స్థానిక మండల విద్యాధికారి (ఎంఈఓ) శ్రీధర్ తెలిపారు. మండలంలోని ఉప్పరపల్లి జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహిస్తున్న ఎస్‌జీఎఫ్ఐ వర్ధన్నపేట జోన్ ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ అండర్–14, 17 విభాగాల క్రీడాపోటీలు శుక్రవారం ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఎంఈఓ శ్రీధర్ అతిథిగా హాజరై మాట్లాడారు. క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయని చెప్పారు. విద్యార్థి దశలోనే క్రీడల్లో ఆసక్తి పెంచుకుని రాణించాలని సూచించారు. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వేణు, డీసీబీఈ సెక్రటరీ కృష్ణమూర్తి, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సెక్రటరీ రఘువీర్, ఎస్‌జీఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సారంగపాణి, ఫిజికల్ డైరెక్టర్ స్వామి, ఎస్‌జీఎఫ్ఐ జోన్ కార్యదర్శి వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్‌లో విద్యార్థుల ప్రతిభ

ఎస్‌జీఎఫ్ఐ జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో ల్యాబర్తి జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు ప్రతిభ చాటారు. అండర్–17 విభాగంలో ఉడుగుల సాయికృష్ణ, అండర్–14 విభాగంలో పంపు రాకేశ్, పంపు యశ్వంత్ ప్రతిభ చాటారు. జోనల్ టీంకు ఎంపికయ్యారు. విద్యార్థులను హెచ్‌ఎం శైలజ అభినందించారు.

సన్మానం



పర్వతగిరి : జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన కేజీబీవీ ఎస్‌ఓ నాజియా సల్మా, అనంతారం ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం శివశంకర్‌లతోపాటు రోటరీ క్లబ్ నుంచి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకున్న సీఆర్టీ రజితను స్థానిక కేజీబీవీలో స్వేరోస్ మండల కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ గాయపు లింగారెడ్డి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రవీణ్, జిల్లా అధికార ప్రతినిధి గారె జయరాజ్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు తేజస్విని, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎద్దు రాహుల్, ధరావత్ జీవన్, తదితరులు పాల్గొన్నారు.

గణిత ఉపాధ్యాయుడికి..



నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి జెడ్పీ సెకండరీ పాఠశాల గణిత ఉపాధ్యాయుడు బొల్లి వెంకటయ్యను ఉద్యోగ విరమణ సందర్భంగా హెచ్‌ఎం రమాదేవి, ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో ఏఏపీసీ చైర్‌పర్సన్ విజేత, మాజీ చైర్‌పర్సన్ పొన్నం మహేశ్వరి, ఉపాధ్యాయులు కిరణ్, రవీందర్, కల్పన, ఫాతిమా, డానియల్ పాల్, సుధాకర్, పత్రాప్, రఘుపతి, ప్రభాకర్, ఆండాలు, అరుణ, శ్రీలత, చందన, శ్రీనివాస్, లెనిన్, తదితరులు పాల్గొన్నారు.

బావిని శుభ్రం చేయించండి

నర్సంపేట : చెన్నారావుపేట శివారులోని పాత పోచమ్మ ఆలయం పక్కనే ఉన్న ప్రభుత్వ మంచినీటి బావిని శుభ్రం చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు. సదరు బావిలో కొంగ చనిపోగా కళేబరం నీటిలోనే ఉంది. అలాగే చెత్తాచెదారం పేరుకుపోయింది. నీరు కలుషితం అవుతోంది. ఆ బావి నీటినే నల్లాల ద్వారా ప్రతిరోజూ గ్రామస్తులకు సరఫరా చేస్తున్నారు. గ్రామ పంచాయతీ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని పలువురు మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని సీనియర్ సిటిజన్స్ క్లబ్ బాధ్యుడు, కవి ములుక సాంబయ్య కోరాడు.

స్వచ్ఛ సేవలో భాగస్వాములు కావాలి

● బీజేపీ ప్రధాన కార్యదర్శి రాణాప్రతాప్‌రెడ్డి



చెత్తాచెదారం తొలగిస్తున్న నాయకులు

నల్లబెల్లి : భారతదేశ ప్రధాని మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని చేపట్టిన సేవా సేవ కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు భాగస్వాములు కావాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి కోరారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం స్వచ్ఛ సేవ కార్యక్రమం నిర్వహించారు. పలు చోట్ల పిచ్చిమొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించారు. రోడ్లను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా రాణాప్రతాప్‌రెడ్డి మాట్లాడారు. సమాజంలోని ప్రతిఒక్కరూ సేవల్లో పాలుపంచుకోవాలని కోరారు. వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తడుక వినయ్, ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు, నాయకులు గుగులోత్ తిరుపతి, బత్తిని కుమారస్వామి, మనోహర్, మత్రి నాగరాజు, తిమ్మాపురం శివ, ఊటుకూరి చిరంజీవి, రాజు, రాజేశ్, అశోక్, సమ్మయ్య, క్రాంతికుమార్, నాగపురి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా పంపిణీలో ప్రభుత్వం విఫలం



ప్రధాన రహదారిపై ధర్నా చేస్తున్న నాయకులు, రైతులు

నర్సంపేట రూరల్ : రైతులకు అవసరమైన మేరకు యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్‌ఎస్ నాయకుడు కడారి కుమారస్వామి, ఎంసీపీఐ(యూ) నాయకుడు కొత్తకొండ రాజమౌళి, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకుడు గట్టి కృష్ణ విమర్శించారు. నర్సంపేట మండలంలోని మాధన్నపేటలోని ప్రధాన రహదారిపై బీఆర్‌ఎస్, ఎంసీపీఐ(యూ), న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కుమారస్వామి, రాజమౌళి, కృష్ణ మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లోనూ రైతులు యూరియా అందక పంటలు నష్టపోయే పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు సాంబరాజ్యం, శనిగరం జంపయ్య, ఎంసీపీఐ(యూ) నాయకులు కేశెట్టి సదానందం, అనుమాల రమేశ్, కర్నె సాంబయ్య, న్యూడెమోక్రసీ నాయకులు ఆకుల వెంకటస్వామి, దేశిని సుదర్శన్, దండు రమేశ్, బొల్లెని రాజీరు, దేశిని ఆనందం, తదితరులు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక



క్రాంతి, అధ్యక్షుడు

నెక్కొండ : కురుమ కుల సంఘం మండల కమిటీని మండల కేంద్రంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం డివిజన్ అధ్యక్షుడు బుడిగొండ భిక్షపతి కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా పెద్దకొర్పోలుకు చెందిన కుండె క్రాంతికుమార్, గౌరవ అధ్యక్షుడిగా కడారి రాంచంద్రు, ఉపాధ్యక్షులుగా అటికె మల్లేశ్, చీర కుమార్, ప్రధాన కార్యదర్శిగా అటికె కుమార్, కోశాధికారిగా నరిగె కుమారస్వామి, సహాయ కార్యదర్శిగా గొండ్ల రాజు, కార్యవర్గ సభ్యులుగా మిరాల శ్రీను, కోర కిషన్, మేడి అశోక్, అన్న అనిల్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు భిక్షపతి మాట్లాడారు. డివిజన్ కమిటీకి మండలం నుంచి అటికె కట్టయ్య, అమ్మ కిరణ్‌కుమార్, బుడిగొండ కుమారస్వామిలను ఎన్నుకున్నట్లు తెలిపారు. సంఘం అభివృద్ధికి పాటుపడాలని కోరారు. అనంతరం కమిటీ అధ్యక్షుడు కాంత్రికుమార్ మాట్లాడారు. సంఘాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. కమిటీ ఎన్నికకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

శరన్నవరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



రాయపర్తి : మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ఆవరణలో దేవి శరవన్నరాత్రి ఉత్సవాల పోస్టర్లను నిర్వాహకుడు పాల్వంచ కోటేశ్వర్, ప్రధాన అర్చకుడు ఆరుట్ల రంగాచార్యులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈనెల 22 నుంచి అక్టోబర్ 3వ తేదీ వరకు ఉత్సవాలు కొనసాగుతాయని చెప్పారు. కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు ఎనగందుల శ్రవణ్ కుమార్, పింగిలి సాగర్, బైరి వరుణ్ కుమార్, కల్యాణ్, సందీప్, గోరంట్ల ప్రభాకర్, కుంట రాజు, వినయ్, నాగరాజు, సచిన్, వంశీ, సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మల నిమజ్జనానికి ఏర్పాట్లు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీడీఓ శంకర్

పర్వతగిరి : మండల కేంద్రంలోని పోలుకమ్మ చెరువు వద్ద బతుమ్మల నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంపీడీఓ మాలోతు శంకర్‌నాయక్ తెలిపారు. పోలుకమ్మ చెరువును అధికారులతో కలిసి ఆయన శుక్రవారం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. చెరువులో పెరిగిన చెట్లు, గుర్రపు డెక్కను జేసీబీతో కార్మికులు తొలగించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడారు. మహిళలు బతుకమ్మ ఆడుకునేలా అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఎంపీఓ శేషు, పంచాయతీ కార్యదర్శి రఘు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిధులు

● ఎమ్మెల్యే మాధవరెడ్డి



రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి

ఖానాపురం: నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి పనులకు ఎస్సీ సబ్‌ప్లాన్ కింద రూ.15 కోట్ల నిధులు మంజూరైనట్లు స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. మండలంలోని అయోధ్యనగర్, చిలుకమ్మ నగర్, మనుబోతులగడ్డ, రాగంపేట గ్రామాల్లో రూ.80 లక్షల వ్యయంతో జీపీ భవనాల, ధర్మారావుపేట, ఖానాపురంలో రూ.91 లక్షల ఖర్చుతో సీసీ రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణాలకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. పరిపాలన సౌలభ్యం కోసం పంచాయతీ భవనాల నిర్మిస్తున్నట్లు తెలిపారు. నర్సంపేటలో 3750 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా నిర్మాణాలు కొనసాగుతున్నాయని చెప్పారు. పలు గ్రామాల రైతులు యూరియా ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమాల్లో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ హరిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, భాగ్యలక్ష్మి, డీఈ మోహన్‌రావు, ఏఈ మణితేజరెడ్డి, ఎంపీడీఓ సునీల్‌కుమార్, నాయకులు ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్‌తో సేవాభావం పెంపు

● కేయూ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ నారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న నారాయణ

నర్సంపేట : ఎన్‌ఎస్‌ఎస్‌తో విద్యార్థుల్లో సేవాభావం పెంపొందుతుందని కాకతీయ యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ మల్లం నవీన్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ప్రొఫెసర్ నారాయణ మాట్లాడారు. ఎన్‌ఎస్‌ఎస్‌ల చేరితే మానవత్వం, సామాజిక సేవలు అలవడుతాయని చెప్పారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో పథకాలు సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని తెలిపారు. ప్రిన్సిపాల్ నవీన్, జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్‌లో చేరి సామాజిక సేవల్లో భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సంధ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కందాల సత్యనారాయణ, డాక్టర్ రాజీరు, గ్లోరీ, తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం



నెక్కొండ : మహిళను పరీక్షిస్తున్న వైద్యురాలు



ఖానాపురం : మహిళను పరీక్షిస్తున్న డాక్టర్ రవి

● పీహెచ్‌సీ వైద్యాధికారి సుమన్

నెక్కొండ : మహిళల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి సుమన్ తెలిపారు. స్థానిక పీహెచ్‌సీలో నర్సంపేట మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వైద్యశిబిరంలో వైద్యులు పలువురికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుమన్ మాట్లాడారు. ఆహార అలవాట్లు ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని చెప్పారు. వైద్యశిబిరాలను మహిళలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల ఈఎన్‌టీ విభాగం వైద్యనిపుణురాలు వాసవి, పీహెచ్‌సీ హెచ్‌వీ వరమ్మ, హెల్త్ అసిస్టెంట్ రవిచందర్‌రెడ్డి, ఏఎన్‌ఎం సరిత, స్వప్న, ఎల్‌టీ మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో మహిళలకు వైద్యాధికారి డాక్టర్ రవితేజ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. మహిళలు రక్తహీనత బారిన పడకుండా పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ రాజయ్య, సిబ్బంది హేమలత, సబిత, శ్రీనివాసచారి, దేవిక, మోక్ష మేరీ, హరికిషన్, తదితరులు పాల్గొన్నారు.

అనాథ విద్యార్థులకు సేవలు అభినందనీయం



సంగెం : నూతన దుస్తులు అందుకున్న విద్యార్థులతో ఎంఈఓ, రాజశేఖర్, తదితరులు

● మండల విద్యాధికారి రాము

సంగెం : అనాథ విద్యార్థులకు సేవలు అందించడం అభినందనీయమని మండల విద్యాధికారి రాము అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీలో తల్లిదండ్రులు లేని, తల్లిదండ్రుల్లో ఒకరు లేని (సింగిల్ పేరెంట్) విద్యార్థులకు ప్రముఖ సమాజ సేవకుడు పులి రాజశేఖర్ ఆధ్వర్యంలో దాతలు సమకూర్చిన నూతన దుస్తులను ఎంఈఓ చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడారు. సద్దుల బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా సమాజ సేవకుడు రాజశేఖర్ చొరవ తీసుకుని దాతల సహకారంతో 40 మంది అనాథ బాలికలకు నూతన దుస్తులు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినులు ఉన్నతంగా ఎదిగి సామాజిక సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి నీలిమ, దాతలు నరహరి, మెట్టుపల్లి రమేశ్, కుంటపల్లి ఉమాశంకర్, బొజ్జ సురేశ్, రౌతు శ్రీనివాస్, నూర ఉపేందర్, ఇందూరి శివారెడ్డి, కొప్పుల గంగాధర్, చిట్టిమళ్ల విజయ్, గాండ్ల రాజు, కుంటపల్లి సంతోశ్ కుమార్, ఇప్పకాయల సందీప్, దొడ్డ సునీల్, వాసం సాంబయ్య, భాస్కర్, రౌతు కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగుల అందజేత

నెక్కొండ : స్థానిక హైస్కూల్ గణిత ఉపాధ్యాయుడు రమేశ్ చొరవతో యూత్ ఫర్ సేవ వరంగల్ చాప్టర్ ప్రతినిధులు సమకూర్చిన స్కూల్ బ్యాగులను తల్లిదండ్రులు లేని విద్యార్థులకు హెచ్‌ఎం రంగారావు చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. అనంతరం హెచ్‌ఎం రంగారావు మాట్లాడారు. గణిత ఉపాధ్యాయుడిని, యూత్ ఫర్ సేవ ప్రతినిధులను అభినందించారు.

నేడు జీపీల ఎదుట ధర్నా

దుగ్గొండి : ఆసరా పింఛన్ పెంపు కోసం నేడు (శనివారం) అన్ని మండలాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాల ఎదుట ధర్నా చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్‌పీ) జిల్లా ఇన్‌చార్జ్ వంగూరి ఆనందరావు కోరారు. మండలంలోని వెంకటాపురంలో గోర్కటి రాజ్‌కుమార్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సమావేశానికి ఆనందరావు హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పింఛన్ పెంచడంతోపాటు కొత్తగా అర్హులను ఎంపిక చేసి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గోర్కటి వంశీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడారు. సమావేశంలో పార్టీ అధికార ప్రతినిధి అక్కిలి నాగార్జున, ప్రధాన కార్యదర్శి గోర్కటి రాజేశ్, మంద శ్రీరామ్, ఉపాధ్యక్షుడు మాతంగి అనిల్, కోశాధికారి జేరిపోతుల శివరాజు, కార్యదర్శి గోర్కటి దిలీప్, తదితరులు పాల్గొన్నారు.